
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం డిసెంబర్ 24, 2024 www.navatelangana.com

భూ మాయ..!



- కోట్ల విలువైన భూమి కబ్జా
- రికార్డుల్లో పెరిగిన భూమి విస్తీర్ణం
- పట్టించుకోని అధికారులు

ఉన్న భూమి కంటే అదనంగా భూమి పెరిగింది... ఏంటి ఆశ్చర్యంగా ఉందా ఇది ముమ్మాటికి నిజం. ఎక్కడైనా ప్రాణం ఉన్న జీవులు పెరుగుతాయి. కాని ఇదేంటి విడ్డూరంగా భూమిపెరిగిందని అనిపించవచ్చు. కాని ఇది నిజం... సినిమాలో మాదిరిగా ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా చేసే కనికట్టు అనుకుంటున్నారా కాదు ఇది నిజం... నిజంగానే భూమి పెరిగింది... మీకు ఇంకా అనుమానాలు ఉన్నాయా అయితే ఒక్కసారి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి రండి... అక్కడ అధికారులను సంప్రదించండి... వారికి కావాల్సిన ముడుపులుచెల్లించండి, ఇంకేముంది ఉన్న భూమి కంటే ఎక్కువ భూమిని మీకు సృష్టించి ఇస్తారు. ఉదాహరణకు మీకు ఒక సర్వే నెంబర్‌లో 10 గుంటల భూమి ఉందనుకోండి... మీరు సదరు తహసీల్దార్ కార్యాలయ అధికారులను సంప్రదిస్తే వారు ఆ సర్వే నెంబర్‌లో ఉన్న భూమికంటే అదనంగా భూమిని రికార్డులో చూపిస్తారు. ఇంకేముంది దాని ప్రకారం మీకు పట్టా పుస్తకాలు వస్తాయి. రికార్డుల్లో నమోదు అవుతాయి. మీరు యథేచ్ఛగా కబ్జాలకు వెళ్లొచ్చు. బ్యాంకులకు వెళ్లి రుణాలను సైతం పొందవచ్చు. ఇదంతా మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి మాత్రమే సాధ్యం. ఇంకెందుకు ఆలస్యం త్వరపడండి...



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ శివారులోగల సర్వే నెంబర్ 5లో కోట్ల రూపాయల విలువైన 10.16 గుంటల భూమి ఉంది. ఇది 1958 నుంచి 1996 వకు రికార్డులో ఇది పొందుపరచబడి ఉంది. కానీ 1999 నాటి నుంచి ఈ భూమి అమాంతం పెరిగి 14.32 ఎకరాలకు మారింది. ఇది ఎలా సాధ్యం ఉండబడిన భూమి చేతులు మారుతుంది, హద్దులు మారుతాయి కాని ఒకేసర్వే నెంబర్‌లో ఉన్న భూమి ఎలా పెరుగుతుందనేది అర్థం కాని ప్రశ్నగా మారింది. బంచరాయిగా ఉన్న భూమి 2005-06 పహాణీ రికార్డులో సర్కారు భూమిగా ఎలా మారింది. అమెండ్‌మెంట్ రిజస్టర్ 1999లో ఒక స్వాతంత్ర్య సమరయోధుడి పేరు మీద 6.05గుంటల భూమి ఉండగా అది 2005-08 నాటి వరకు రికార్డులో నమోదు కాకపోవడం అధికారులకే తెలియాలి.

2005-06 నాటి నుంచి రికార్డు మొత్తం 5వ సర్వే నెంబర్‌లో చేతి రాత మార్పు కలిగి ఉండడం పట్లపలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా 2005-06లో సరికొండ రామశందర్‌రాజుకు అమెండ్‌మెంట్ రిజిస్టర్‌లో 6.05 గుంటల భూమిగా నమోదు చేయగా పహాణీలో సర్కారు భూమిని కొట్టివేసి 5.27 గుంటలు మాత్రమే నమోదు ఎలా చేశారు. అమెండ్‌మెంట్‌కు, 1999 పహాణీకి, 2005 పహాణీలలో చేర్పులు తప్పుగా నమోదు కావడంలో ఉన్న అధికారుల చేతివాటం అర్థం అవుతుంది. దాంతోపాటు పహాణీ సీరియల్ నెంబర్లు సైతం లేకుండా భూవిస్తీర్ణంను నమోదు చేయడం పట్ల అనుమానాలు కల్గుతున్నాయి. 1995-96 పహాణీలో సర్వే నెంబర్ 5/6 లో గుడిపాటి సాయమ్మ, 5/7లో కొండ లింగమ్మ, 5/8లో చల్లా మట్టయ్య, 5/10లో గొంగలి సాయన్న పేర్లు ఉండగా 2005-06 పహాణీలో 5/6 బొడ్డు పద్మ, 5/7 లో బొడ్డు సావిత్రమ్మ, 5/8లో భల్లా యర్రయ్య, 5/10లో బొడ్డు వెంకటమ్మ పేర్లు నమోదు కావడం వెనుక పెద్ద కుంభకోణం ఉన్నట్లు అర్థం అవుతుంది.. అదేవిధంగా 1995-96 పహాణీలో సర్వే నెంబర్ 5లో పది విభాగాలు ఉంటే 2005-06లో 13 విభాగాలు వచ్చాయి. అడిగేవారు లేరని..... ఉన్నభూమిని అధికారులు ఇష్టమొచ్చినట్లు తాయిలాలు తీసుకోని రికార్డులను మార్పు చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారులు ఆ సర్వే నెంబర్లో సర్వే చేస్తే భూకబ్జాదారుల బాగోతాలు మొత్తం వెలుగు చూసే అవకాశం ఉంది.

నాన్నకు ప్రేమతో... నాలుగు గుంటలు...

ఈ సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి ఉండగా ఆ భూమిని కాజేసేందుకు ప్రజాప్రతినిధి భర్త ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో పార్టీ అధికారంలో ఉండడంతో అధికారులను తమవైపు తిప్పుకోని సర్వే నెంబర్‌లో 20గుంటల భూమిని తన అనుచరుడి పేరిట రికార్డుల్లో ఎక్కించుకున్నారు. అందులో నుంచి నాలుగు గుంటలు తనకు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు కాగితాలు సృష్టించి ఆ నాలుగు గుంటల్లోనాన్న సమాధి పెట్టినట్లు సృష్టించి ఆ భూమిని కాజేశారు. చుట్టు ప్రహారీ కట్టడంతో పాటు అందులో కూరగాయల తోటను సాగుచేశారు. తన తండ్రి సమాధి పేరిట నాలుగు గుంటల ప్రభుత్వ భూమిని కాజేశాడు.



ఆచరణలో అమలు కానీ అధికారుల మాటలులి

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు పదేపదే చెప్తున్నా ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. ఇటీవల ప్రభుత్వ భూమి ఆక్రమణకుగురైందని సర్వే నెం.60, 61, 626లలో ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమి అంటూ బోర్డును కూడా ఏర్పాటు చేశారు. కాని పట్టణానికి కూతవేటు దూరంలోని అత్యంత విలువైన ప్రభుత్వభూమి అప్పనంగా కబ్జా అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. స్వాతంత్ర్య సమరయోధుల పేరిట కొందరు భూమిని కాజేయగా మరికొందరు అధికారులఅండదండలతో రికార్డుల్లో, ధరణిలో పేర్లు ఎక్కించుకోని దర్జాగా కబ్జా చేశారు. ఈ తతంగం ఒక్క సర్వే నెంబర్‌లో ఉన్న భూమికి అదనంగా విస్తీర్ణం రికార్డుల్లో పెరగడం రెవెన్యూ అధికారుల పనితీరు పట్ల అనుమానాలు కలుగుతున్నాయి.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు



హరిబాబు (తహసీల్దార్)

ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే పట్టణ శివారులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించే పనిలో ఉన్నాం. ప్రభుత్వ భూములు కాపాడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. సర్వే నెంబర్ 5లో కొందరికి ప్రభుత్వ భూమిని ఆసైండ్ చేసినట్లు తెలిసింది. మిగిలిన భూమి కబ్జాకు గురైనట్లు మా దృష్టికి రాలేదు.ఆ సర్వే నెంబర్‌లో ఉన్న భూమిలో సర్వే చేసి కంచె వేసి ప్రభుత్వ భూమిని కాపాడుతాం.



ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలి
- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -క్లాక్‌టవర్

లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఆ పార్టీ నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వద్ద మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. వాటిని పంపిణీ చేయకపోవడంతో శిథిలావస్థకు చేరాయన్నారు. గత బబీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల లేని పేదల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి అందులో నుండి వీడియో, కెమెరాలలో లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేసిందన్నారు. వారికి వెంటనే స్వాధీనపరచకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కిరాయి ఇండ్లలో నివాసముంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరకుండా పేదలకు స్వాధీనపరిచి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. మౌలిక సదుపాయాలకు కావలసిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 26 నాటికి లబ్ధిదారులకు స్వాధీరపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఫిబ్రవరి మొదటి వారంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు తామే స్వాధీనం చేయిస్తామని హెచ్చరించారు. అనంతరం లిడబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ గా సీపీఐ(ఎం) పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తో పాటు 19మంది తో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్నా అనంతరం జరిగిన సభకు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ ,కోట్ల అశోక్ రెడ్డి, గుండాల నరేష్, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, గంజి నాగరాజు, మారగోని నగేష్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ లబ్ధిదారులు లతీఫ్ సుజాత శ్రీనివాస్ జహంగీర్ గణేష్ బిక్షపతి తది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆదర్శ పాఠశాల హాస్టల్ లో కుళ్లిన కూరగాయలు, పాడైన అరటి పండ్లు పెడుతున్న హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం మిర్యాలగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో తుంగపాడు ఆదర్శ పాఠశాల కళాశాల హాస్టల్ రూంను పరిశీలించి నిరసన తెలిపారు. అనంతరం జగన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ఆదర్శ పాఠశాలలో అనేకమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వందలాది మంది విద్యకు దూరమవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో పీఏపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు మంచి భోజనం అందక హాస్పటల్ పాలైనట్లు తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు ఆదర్శ పాఠశాలలో అధికారుల్లో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరమన్నారు. కుళ్లిపోయిన వంకాయలు, పాడైన అరటిపండు పెట్టి విద్యార్థుల ప్రాణాలు తీస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ టౌన్ కార్యదర్శి నుమాన్, తరుణ్, బురాన్, , పవన్, కిరణ్ పాల్గొన్నారు.

టైలు, బెల్టులు ఐడి కార్డులు పంపిణీ



నవతెలంగాణ -పెద్దవూర

మండలం లోని పాల్తితండ ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు గ్రామానికి చెందిన పాల్తీ శంకర్ నాయక్ 10 వేల రూపాయలు విలువ చేసే టైలు,బెల్టులు,ఐడి కార్డులను విద్యార్థులకు బహుకరించారు.అదేవిధంగా స్పోర్ట్స్ డ్రస్సును గ్రామానికి చెందిన పాల్తి రమేష్ విద్యార్థులకు బహుమతిగా ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తరి రాము హాజరై దాతలను,గ్రామస్తులను అభినందించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇప్పటివరకుమండలంలో 50శాతం ప్రధానోపాధ్యాయులు టైలు, బెల్టులు, ఐడి కార్డులు ఏర్పాటు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.మిగతా 50 శాతం డిసెంబర్ 31 లోపు ఏర్పాటు చేయించేలా సూ స్థామని తెలిపారు.అనంతరం ధాతలను ఘన సన్మానం చేశారు.

తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలి

- ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జనవరి 1, 2025 ఆధారంగా తయారు చేస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి ఆదేశించారు . సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ ,ఆర్డీవోలు, తహసిల్దారులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫొటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫొటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నామన్నారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు,7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫొటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్. రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీ కాలువను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ శివారులోని సర్వే నంబర్ 626 లో ఎన్ఎస్పి డిస్ట్రిబ్యూటరీ కాల్వను రాయపూడి భవానీ 12 ఫీట్ల మేర వెడల్పు, 263 ఫీట్ల మేర ఆక్రమించారని వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు నాగునాయక్, ఎ.సతీష్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆ కాల్వ చివరన సబ్ జైలు వద్ద 12 అడుగుల మేర వెడల్పు ఉండగా ఎగువన తక్కువగా ఉండటం ఎలా అని ప్రశ్నించారు. 12 అడుగులున్న కాల్వ మధ్య నుండి చూసిన రెండు వైపులా ఆరేసి అడుగులు ఉండాలని అలా లేదని ముమ్మాటికీ ఎక్కువనే ఆక్రమించారని ఆయన ఆరోపించారు. రెవిన్యూ, సర్వేకె అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు తిరిగి సర్వే నిర్వహించి కాల్వ భూమి తేల్చాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ -చింతపల్లి

టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం మండల విద్యాధికారి నీరుడు అంజయ్యతో కలిసి ఆ సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రం లక్ష్మీ గార్డెన్స్ లో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగు రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పాల్గొంటారని తెలిపారు.ఈనెల 28 వ తేదిన విద్యా సదస్సులో భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏమి జరుగుతుంది అనే అంశంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ గారి ప్రసంగం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు బద్దెల కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వాణి కుమారి శ్రీలత, భాగ్యలక్ష్మిసువర్ణ, సుమలత, ఎన్.వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

చండూరు : విద్యవైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో జిల్లా కేంద్రంలో లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో డిసెంబర్ 28, 29 ,30 తేదీలలో జరగనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నాంపల్లి సైదులు తెలిపారు. సోమవారం స్థానిక కాంప్లెక్స్ వద్ద జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, చామలపల్లి జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి చామలపల్లిలో టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన సైదులు, కత్తుల మమత, మండల బాధ్యులు గిరి, సతీష్, ఆంజనేయులు, రాములు, సంతోష్, ప్రవీణ పాల్గొన్నారు.



రూ.7 లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది

- భూ భారతి తో తీరనున్న రైతుల కష్టాలు
- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్

రాష్ట్రంలో రూ 7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మండలానికి చెందిన 83 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డును 30 సంవత్సరాలకు అమ్మేసి బీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు దోచుకుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇంటికో ఉద్యోగమని నిరుద్యోగాన్ని పెంచి పోషించిందన్నారు. ఈ రేసింగ్ పేరుతో కేటీఆర్ 55 కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచుకున్నాడన్నారు .20 లక్షల ఎకరాల భూమిని పార్ట్ బి లో పెట్టి రైతులను ఇబ్బంది పెట్టారని దుయ్యబట్టారు. ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చిందన్నారు. దీంతో రైతుల కష్టాలు తీరనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్ మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎంజీయూలో గణిత దినోత్సవం



నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మ గాంధి విశ్వవిద్యాలయం గణిత విభాగంలో శ్రీనివాస రామానుజం జయంతిని గణిత విభాగ అధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ గణిత విభాగం అన్ని రంగాల్లో ముందంజలో ఉందని , గణిత విద్యార్థులు కూడా అన్ని విషయాల్లో ముందుండాలని సమాజంలో ఉండే విద్యార్థులకు గణితం పై మక్కువ పెంపొందించాలని సూచించారు.. గణిత విభాగ ఆచార్యులు డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి , డాక్టర్ మద్దిలేటి పసుపుల ఈనెల 13 నుంచి 15 వరకు నేపాల్ దేశంలోని ఖాట్మండు ప్రాంతంలో ట్రిబుల్ వన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన వెళ్లి అక్కడ వీళ్ళ పరిశోధన పత్రాలను సమర్పించినందుకు ఉపకులపతి ఆచార్య ఖజా అల్తాఫ్ హుస్సేన్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి ప్రిన్సిపాల్ అభినందించారు. డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి, డాక్టర్ డి ఐమావతి, డాక్టర్ ఏ శ్రీనివాస్ డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్ , విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ గో పాఠశాలలో రైతు దినోత్సవం

నవతెలంగాణ- చిట్యాల

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రీన్ గ్రో పాఠశాల యజమాన్యం మండల పరిధిలోని ఉత్తమ రైతులను శాలువలతో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రైతుల వేషధారణలతో అల్లరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతులు పిశాటి సత్తి రెడ్డి, కన్నె బోయిన మాలింగం, కొనతం సత్తిరెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్, కునూరు మధు, వేలు పెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఆశాల బస్సు యాత్రను జయప్రదం చేయాలి





నవతెలంగాణ -మిర్యాలగూడ

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల అసోసియేషన్ చేపట్టిన బస్సుయాత్రకు ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. బస్సు జాత జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్‌నగర్ పీహెచ్‌సి, మండలంలోని ఆలగడప పీహెచ్‌సిబస్సుజాత పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. వారికి కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బస్సు జాత ఈనెల 25న నల్గొండకు వస్తుందని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మహేశ్వరి, స్వర్ణ, రామ శేషు తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 31 వరకు నిర్వహించే రాష్ట్ర బస్సుయాత్రను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను , సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని వైద్య శాల ముందు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తోటపల్లి బాల నారాయణ, మమత, మహేశ్వరి, షాహిన్ , సునీత జ్యోతి విజయలక్ష్మి, సలోమి పాల్గొన్నారు.

నాంపల్లి : ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగాఈ నెల31తేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ నాంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసా కు సోమవారం కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి,ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షురాలు రమావత్ కవిత, ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత, మండల నాయకురాలు ఎద్దుల సునీత, విజయలక్ష్మి, సరిత నీలిమ అలివేలు పద్మ చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సూర్యాపేట
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయానగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. జయకర్ పవిత్ర వాణి చిన్న పిల్లలకు బైబిల్ వాక్యములను బోధించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రిస్మస్ ఒక అన్వేషణ అని క్రిస్మస్ అంటే ఆరాధన అని ఆనందమని ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పండుగను సంతోష సమాధానాలతో ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య సంఘ సభ్యులు క్రిస్మస్ కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య, జాన్ మోజాస్ ,శ్యాంబాబు జగ్గు నాయక్, మేరమ్మ, రాంబాబు, తబిత, సునీత, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-నూతనకల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాలశంకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంజాబ్‌లో రైతులు చేస్తున్న పోరాటాన్ని అనిచి వేయడం సరికాదంటూ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి కూసు సైదులు గీత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు రైతు సంఘ నాయకులు బత్తుల జనార్ధన్ గజ్జల్ల కృష్ణారెడ్డి తొట్ల అచ్చయ్య సామ వెంకట్ రెడ్డి గాజుల జానయ్య మున్న మహేష్ జటంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను ఈఆర్ఓలు పరిశీలించాలి

- స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 పై సమీక్షలో రోల్ అబ్జర్వర్, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి.బాల మాయ దేవి



నవ తెలంగాణ సూర్యాపేట కలెక్టరేట్

ఎక్కువగా ఓట్లు నమోదైన పోలింగ్ కేంద్రాలు, ఎక్కువగా ఓట్లు తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈఆర్ఓలు పరిశీలించి, ఎక్కువ నమోదు కావటానికి గల కారణాలు తెలుసుకోవాలని రోల్ అబ్జర్వర్, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి.బాల మాయ దేవి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి స్పెషల్ సమ్మరి రివిజన్-2025పై జిల్లాలోని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మరణించిన వారి ఓట్లు మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా గానీ వారి కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ తీసుకొని గాని తొలగించాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి ఎపిక్ కార్డులు పంపిణి చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సూపర్ చెకింగ్ ఫారంలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఫొటోలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజవర్గాల పరిధిలో 1205 పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 5,15,617 అలాగే పురుషుల ఓట్లు 4,92,446 ఉన్నాయని మొత్తం 10,08,120 ఓట్లు ఉన్నాయని వాటిలో వికలాంగుల ఓట్లు 18044 ఉన్నాయని,18-19 సంవంత్సరాల వారివి 20,664 ఓట్లు ఉన్నాయని అలాగే 85 సంవత్సరాలు పై బడిన వారు 7357 మంది ఉన్నాయని తెలిపారు.జిల్లాలో 1205 బి యల్ ఓ లు, 121 సూపర్ వైజర్లు విధులు నిర్వహిస్తున్నారని లింగ నిష్పత్తి 1045 ఉన్నదని, అలాగే ఓటర్ జనాభా నిష్పత్తి 755 గా నమోదు అయినదాని తెలిపారు.జిల్లాలో నవంబర్ 9,10,23 అలాగే 24 తేదీలలో లలో నాలుగు స్పెషల్ క్యాంపెనింగ్ డే లు నిర్వహించటం జరిగిందని వాటి ద్వారా ఫారం -6 లు 216,ఫారం -7 లు 43,ఫారం -8 లు 129 మొత్తం 388 దరఖాస్తు లు వచ్చాయని వివరించారు.ఇప్పటి వరకు జిల్లాలో ఫారం -6, 7,8, 15,726 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 12,916 ఆమోదం తెలపటం జరిగిందని అలాగే 2761 తిరస్కరించటం జరిగిందని , మిగిలిన 49 ధరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు.ఓటర్ల జాబితాపై పలు మార్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించమని,మరణించిన వారి ఓట్లు డెత్ సర్టిఫికెట్ ద్వారా గాని కుటుంబ సభ్యుల అనుమతి తో గానీ తొలగిస్తామని,ఎక్కువ ఓట్లు నమోదైన అలాగే తొలగించిన పోలింగ్ కేంద్రాల ఓట్లను పరిశీలన చేస్తామని,

సూపర్ చెక్ ఫారం లు త్వరగా పరిష్కరిస్తామని, ఎపిక్ కార్డు లు జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి పంపిణి చేస్తామని రోల్ అబ్జర్వర్ కి కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్ డి ఓ లు వేణు మాధవ్, సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, వేణు తహసీల్దార్ లు, ఎలక్షన్ డి టి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదలచేసి రైతులను ఆదుకోవాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నాగారం

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని వెంటనే విడుదల చేసి రబీ పంటలకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి కోరారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ఇప్పటికే రైతులు వరి పండించుటకు నార్లు పోసి నీరు ఎప్పుడు వదులుతారు అని ఎదురుచూస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు ఇతర ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు కాలువల ద్వారా గతంలో నీరు అందించడం వలన రైతులు రబీలో వరి పండించుకున్నారని అన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే నీరును విడుదల చేయాలని దీనివలన తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు సాగు చేయుటకు ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం కోసం శ్రద్ధ తీసుకోవాలని ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం గత పాలకుల వలన నిర్లక్ష్యానికి గురై వివక్షగురై అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గం నుండి వివిధ మండలాలకు పోయే అంతర్గత రోడ్ల నిర్మాణం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మాణం గురుకుల పాఠశాలలో సరైనటువంటి ఆహారాన్ని అందించడంలో శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి, మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, జి.వెంకటేశ్వర్లు మల్యాపురి మహేందర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ ,ఆటో ఢీకొని మహిళ మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

ట్రాక్టర్ ఆటో ఢీకొని ఓ మహిళ మృతి చెంది మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన అనంతగిరి మండల పరిధిలోని రాగాపురం రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడకు చెందిన రెడ్డి బోయిన మల్లయ్య సరోజిని దంపతులు సరోజినీ తల్లి ఊరు నాయకన్ గూడెం ఆటో మాట్లాడుకుని ఆటో డ్రైవర్ తోట వీరబాబుతో కలిసి నాయకన్ గూడెం వెళుతున్న క్రమంలో అనంతగిరి మండలం రాగాపురం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఆటోలోని సరోజినీ(38) అక్కడికక్కడే మృతి చెందింది, ఆటో డ్రైవర్ తోట వీరబాబుకు తలకు తీవ్ర గాయాలు అయినాయి. మృతురాలి భర్త మల్లయ్య ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 సహాయంతో మృతదేహాన్ని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌ల ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు



నవతెలంగాణ-చిలుకూరు

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. సోమవారం మండలంలోని శీతల తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వెరిఫికేషన్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ఇండ్లు లేని వారికి వెరిఫికేషన్ చేసి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కట్టెకోల నవీను పంచాయతీ సిబ్బంది దానియ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాణావతి కృష్ణ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసి విద్యార్థులకు అందించే నూతన డైట్ విధానాన్ని ఎంపీడీవో సునిత సోమవారం మండల పరిధిలోని వెంకేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీని, ఇందిరమ్మ ఇంటి సర్వేలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో త్వరితగతిగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వారి వెంట పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని ఈటూరు గ్రామ శివారులో ఉన్న సిద్దిక్ ఫైబర్, శ్రీనివాస జిన్నింగ్ మిల్లులో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్ సోమవారం జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీధర్ పత్తి వ్యాపారస్తులు, మిల్లుల యాజమాన్యంతో కలిసి రైతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మిల్లర్ల యాజమాన్యాలు రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఐ అధికారి గిరీశం విశ్వనాథ్ రామ్ రెడ్డి సురేష్ మిల్లర్ల యాజమాన్యం రైతులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఇండ్లు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్ నగర్



అర్హులైన వికలాంగులకు పట్టణ సమీపంలోని రామస్వామి గట్టు వద్ద ప్రభుత్వం నిర్మించిన సింగల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాసులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు ఆకుల రాము పట్టణ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వీరాంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో ఇండ్లు లేని దివ్యాంగులు చాలామంది ఉన్నారని ప్రభుత్వం దివ్యాంగులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వెళ్ళను కేటాయించి వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఖాదర్ వణుకుపాటి లక్ష్మణరావు బంటు పుల్లయ్య పల్లెపు రామకృష్ణ ఇసాక్ రూప రాణి ఎర్రగడ్డ ఆదిలక్ష్మి నాగరాజు శీను పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని దీంతో గురుకుల విద్యాలయ పాఠశాలలో చదువు విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తుందని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే రిజిస్టర్లు రికార్డులను తనిఖీ చేశారు. గత 16 సంవత్సరాలుగా పెరుగని డైట్ చార్జీలు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనంలో నూతన మెనూ ప్రకారం చికెన్ గుడ్డు మాంసములలో ఏదో ఒకటి ఉండేలా మెనూను రూపొందించామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్పు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు డ్రెస్ మెటీరియల్ కోసం పదిహేను వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి భోజనం ఎలా ఉంది అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. తాను మైనారిటీ గురుకుల పాఠశాల సొంత భవనం ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నూతన భవన నిర్మాణం కోసం కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,తాసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేషు కుమార్, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మైనారిటీ వెల్ఫేర్ జిల్లా అధికారి జగదీశ్వర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి లింగయ్య,పాఠశాల ప్రిన్సిపాల్ ఉమారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో రూ.3లక్షల జరిమానా, 6నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-కోదాడ టౌన్

చెక్‌బౌన్స్ కేసులో నిందితునికి కోదాడ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య రూ.3 లక్షల జరిమానా, 6 నెలలు జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. వివరాలోకి వెళితే కోదాడ కోర్టులో 2018లో సీసీ 517/2018 కేసు నమోదు అయింది. మునగాల మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ నిర్వహిస్తున్న మోదుగు రామకృష్ణ రెడ్డి వద్ద పెన్ పహాడ్ మండల కేంద్రంలో పెస్టిసైడ్స్ షాప్ నిర్వహిస్తున్న ముదిరెడ్డి స్వాతి పురుగు మందులు అప్పుగా తీసుకెళ్లి ఆ బాకీ చెల్లించడానికి రూ.3 లక్షలకు చెక్ ఇచ్చింది. అట్టి చెక్ మునగాల బ్యాంక్‌లో వేయగా 2018లోనే చెక్ బౌన్స్ అయి చెక్ రిటర్న్ చేయబడినది. దాన్ని రామకృష్ణారెడ్డి తన న్యాయవాది ఉయ్యాల నర్సయ్య ద్వారా నోటీసులు పంపించి, నెగోషనబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ కింద కోదాడ 2వ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో కేసు నమోదు చేశారు. అట్టి కేసును మేజిస్ట్రేట్ భవ్య గారు సాక్ష్యాలను విచారించి అప్పు బాపతు ఇచ్చిన చెక్ డబ్బులు 3 లక్షల రూపాయలు చెల్లించాలని మరియు చెక్ ఇచ్చి మోసం చేసినందుకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ కోర్టు సోమవారం తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఫిర్యాదు దారు తరుపున న్యాయవాదిగా ఉయ్యాల నర్సయ్య, నిందితురాలు తరుపున న్యాయవాదిగా బిక్షయ్య (రంగారెడ్డి జిల్లాకోర్టు) వ్యవహరించారు. 2025 జనవరి21 వరకు డబ్బులు చెల్లించాలని పేర్కొన్నారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టులను అందచేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు



నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టులను వెంటనే అందజేయాలని గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజి బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగి భూములకు విపరీతంగా ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారనీ అట్టి వారిపై ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని కోరారు. నీరా, తాటి, ఈత, ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని 5 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణ నోముల వెంకన్న సొసైటీ అధ్యక్షులు బూడిద మల్లయ్య బీస్ రామచంద్రయ్య గాజపోయిన జనార్ధన్ చామకూరి రమేష్ సంపట సుదర్శన్ తొట్ల అచ్చాలు పబ్బతి వెంకన్న తొనుకునూరి చిన్న లింగయ్య తొనుకునూరి చిన్న సైదులు తోనుకూనూరి ఉప్పలయ్య మారగాని వెంకటయ్య వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చివ్వెంల

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక 6 వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి చిలక రమేష్ కోరారు. మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల కరపత్రాలను మండల విద్యాధికారి రమణ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30 తేదీలలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని చెప్పారు. మహాసభల్లో ప్రస్తుత విద్యారంగంపై జరుగుతున్న పరిణామాలపై లోతైన చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, ఉపాధ్యాయుల సమస్యలపై మేధావుల ఆధ్వర్యంలో చర్చిస్తారని చెప్పారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రో. నాగేశ్వర్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, సంఘం రాష్ట్ర బాధ్యులు పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో కోటయ్య, వెంకటనర్సమ్మ, కవిత, సత్తెమ్మ, రంగారావు, తబిత పాల్గొన్నారు.

కోదాడరూరల్: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి పాండురంగ చారి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమము ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం, పాఠశాల విద్య రంగంలోని అనేక సమస్యలను పోరాటాల ద్వారా సాధిస్తున్నది యుటిఎఫ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కార్యదర్శి సైదిరెడ్డి,జిల్లా కార్యదర్శి కే జ్యోతి, ధనమ్మ,కుమారి తదితర ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

మోతె: ఈనెల 28 నుండి 30 వరకు నల్గొండలో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల గోడపత్రికను స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం గోడపత్రికను మోతె కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డి శోభ బాయ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘము జిల్లా కోశాధికారి కార్యదర్శి జి వెంకటయ్య డీలాలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మొదటి రోజు జరిగే మహాసభ ప్రారంభ ర్యాలీలో విద్యా సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ సంఘము విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రథమ శ్రేణిలో నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఏలే సీనయ్య డీ నరేష్ కే సాయిరాం ఎం యాదయ్య డి శ్రీనివాస్ జి కవిత ఉషారాణి ఎండి షా జది బేగం నార్ల లక్ష్మీనారాయణ బి ఉప్పయ్య పాల్గొన్నారు.

జనవరిలో డ్రా తీయడానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జనవరిలో రెండు పడక గదుల కేటాయింపు కొరకు డ్రా తీయుటానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి రాంబాబుతో కలిసి స్వీకరించారు. ఫిబ్రవరి నెలలో జరిగే పెద్దగట్టు జాతరకు సంబంధిత శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికను అందజేయలేదని రేపటికల్లా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు.ప్రజావాణిలో మొత్తం 94 దరఖాస్తులు రాగా శాఖ లవారీగా దరఖాస్తులను అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు వివరణ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్‌డిఓ అప్పారావు, డిటిడిఓ శంకర్, సిపిఓఎల్ కిషన్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ ,పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ ,డి ఈ ఓ అశోక్, డి డబ్ల్యు ఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లపై రాజకీయ జోక్యం తగదు

నవతెలంగాణ-మఠంపల్లి

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయ జోక్యం చేసుకోరాదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అన్నారు. ఈ విషయం ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ సర్వేలు భాగంగా అధికారులు నిర్ణయించిన ప్రకారంగానే పేద ప్రజలకు పక్కా ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, ధరావతు హర్యానాయక్, ఎం రాజు, పొడిచేటి రాము, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు నిధులు విడుదల చేయాలి

నవ తెలంగాణ-గరిడేపల్లి



రైతు బందు నిధులు తక్షణమే విడుదల చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్‌కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతుబంధు నిధులు విడుదల చెయ్యాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ శ్రవంతికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రైతాంగానికి రబీ ఖరీఫ్ పంటలకి ఈ ప్రభుత్వము రైతు బంధుస్తానని చెప్పి ఈయకపోవటం మూలాన రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలు తెచ్చి ఎరువులు కొనడం తో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. వెంటనే రైతాంగానికి ఖరీఫ్ రబీకి సంబంధించిన రైతుబంధు వెంటనే విడుదల చెయ్యాలని అంతేకాక కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి కట్టపై 600 రూపాయలు పెంచి 20 20 ఎరువులు కట్టకి 300 పెంచినది అని పెస్టిసైడ్ ఎరువులకు కూడా విపరీతమైన రేట్లు పెంచి టోటల్గా వ్యవసాయానికి సబ్సిడీ మొత్తం ఎత్తివేయడం మూలాన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిపాటి మట్టయ్య మాజీ సర్పంచ్ రాచపల్లి రామస్వామి మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం పందిరి వీరారెడ్డి ఎరవెల్లి వెంకటరెడ్డి పెడబోతు కృష్ణారెడ్డి కుసుమ బిక్షమా రెడ్డి ఠాగూర్ పోలేపల్లి లచ్చయ్య రాచమల్ల ముత్తయ్య కే కృష్ణమూర్తి ఆర్ రామకృష్ణ ఆర్ సైదులు దేవర వెంకటరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐలో చేరి సంపూర్ణ విద్యార్థులుగా మారాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



ఎస్ఎఫ్ఐలో చేరి సంపూర్ణ విద్యార్థులుగా మారాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు వినోద్ కుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1970లో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నేటికీ 504 సంవత్సరాలు పూర్తి చేసుకుని అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఘనత దక్కుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అధ్యయనం పోరాటం అనే లక్ష్యంతో విద్యార్థులకు ముందు ఉంటుంద ని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం. రాజు, రాజేష్, ప్రదీప్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఆపదలో ఉన్న ప్రజలకు ఎల్లప్పుడూ ఆదుకుంటామని మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి నర్సింగ్‌రావు అన్నారు.సోమవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, పెద్దమాసాయిపేటలో



గ్యార ఆంజనేయులు నిన్న రాత్రి మరణించారు.మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.తన సొంత నిధులతో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి బండ బాలసిద్దులు, కటకం కృష్ణమూర్తి, మైలారంమధు, సాగర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ వార్డుసభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, పెద్ద మాసాయిపేటలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్యార ఆంజనేయులు నిన్న రాత్రి మృతి చెందారు. విజయజహంగీర్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తన సొంత నిధులతో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండి.జహంగీర్, మాజీ కో ఆప్షన్‌సభ్యులు ఎండి యాకూబ్, ఆది జాంబవుల ఆటో యూనియన్ అధ్యక్షుడు బాకీ మొగులయ్య, మాజీ వార్డ్ నెంబర్ సుంచు వినోద్‌కుమార్, కోల కృష్ణగౌడ్, సుంచు నరసయ్య, సుంచు శంకరయ్య, ఒగ్గు కిషన్, సుంచు భిక్షపతి, సుంచు సత్తయ్య, సింగిల్ విండో చైర్మెన్ ఎర్రగుంట కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంచు సంజీవ, సుంచు స్వామి పాల్గొన్నారు.

తవేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో గణిత దినోత్సవం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్‌లో జాతీయ గణితదినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సృజనాత్మకతతో నిర్వహించిన గణిత ప్రదర్శన పలువుర్ని విశేషంగా కట్టుకుంది. విద్యార్థులు ఘనకానికి సంబంధించిన విషయాలను చర్చించారు.అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి ప్రదర్శనలు చేయడం ద్వారా,గణిత దినోత్సవం నిర్వహించడం ద్వారా పిల్లలలో దాగున్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికితీయొచ్చన్నారు.గణితం పట్ల ఉన్న భయం పోగొట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాల్వేరుఅశోక్, ఉపాధ్యాయులు అస్మ,మల్లేష్, సునీత, విద్యాసాగర్, పావని, నాగరాజు, ముత్యాలు, వెంకట్ కాంబ్లి, ,మహేష్, విజయ, సుధారాణి, అనిత, శాంతి, మమత,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ పేదలకు వరం

నవతెలంగాణ-అడ్డగూడూరు

కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ నిరంజన్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య,ఎంపీఓ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

నవతెలంగా-మోత్కూర్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పందుల నగేష్‌కుటుంబాన్ని, సోమవారం మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి పరామర్శించారు.అనంతరం వారికి 50 కేజీ ల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, జిల్లా నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు మెంట నరసింహ,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, సుంకిశాల అనిల్,ఎమ్మార్పీఎస్, మండల అధ్యక్షులు కురెళ్ళ శ్రీరామ్,కాంగ్రెస్‌మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు.సేవాదళ్ అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య.యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, పరుశరాం,వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ కబడ్డీజట్టుపై భువనగిరి జిల్లా విజయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 22 నుండి 25 వరకు హైదరాబాద్ హక్కింపేట స్పోర్ట్స్ హాస్టల్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి, బాలికల కబడ్డీ పోటీల్లో ఆసిఫాబాద్ జట్టు 12 పై యాదాద్రి భువనగిరి జిల్లా 38 తో ఘనవిజయం సాధించింది. కొచ్ చంద్రకుమార్ ని, గెలుపొందిన క్రీడాకారులను, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పూల నాగయ్య అభినందించారు.

నేడు ప్రజా వేదిక

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలంలోని 23 గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ మంగళవారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రజావేదిక నిర్వహించనున్నట్లు, ప్రజావేదికకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని ఏపీఓ రమేష్ కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాజకీయపార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించాలని కోరుతూ సీపీఐ(ఎం) పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యుడు బోయ యాదయ్య గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్,సబ్ శాఖ కార్యదర్శి నేరడి మహేష్ మహిళా శాఖ కార్యదర్శి రోడ్డ సోని, గ్రామ కమిటీ సభ్యులు బోయ మధు, మీసాల లింగయ్య, నక్క లింగస్వామి, సిద్ధగోని శ్రీకాంత్, సభ్యులు బోయ సాయికిరణ్ ఉన్నారు.

కాటన్ మిల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

మండలకేంద్రంలోని సిద్దేశ్వర కాటన్ మిల్లులో సోమవారం నల్లగొండ విజిలెన్స్ అధికారులు సందర్శించి తనిఖీలు నిర్వహించారు.కాటన్‌మిల్లులోని రికార్డులను, పత్తిని పరిశీలించారు.పత్తి కొనుగోలు నిర్వహించడం గురించి



రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏవో అపర్ణ,ఏఈఓ మనిషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

స్వర్ణగిరి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రావాల్సిందిగా ట్రస్ట్ సభ్యులు మానేపల మురళీకృష్ణ మానేపల్లి గోపికృష్ణ సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే కుంభంఅనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి విజ్ఞప్తి చేశారు.ఆలయ పూజారులుఆశీర్వచనలు ఇచ్చారు.

రైతే దేశానికి వెన్నెముక : ఎంఈఓ

నవతెలంగాణ-చౌటుప్పల్

రైతే దేశానికి వెన్నెముక అని మండల విద్యాధికారి గురువారావు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని శ్రీ



చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదు, భోజ్యం లేదని తెలిపారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీశ్ మాట్లాడుతూ అందరి ఆకలి తీర్చడం కోసం నిస్వార్థంగా వ్యవసాయం చేస్తున్న రైతులే నిజమైన హీరోలని తెలిపారు. రైతుల వేషధారణ, వ్యవసాయ పనిముట్లతో విద్యార్థులు పలువురిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌ఛార్జ్ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఏఓ గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హర్షిత్‌నాయక్‌కు నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని యావపూర్ గ్రామానికి చెందిన నర్సింహానాయక్ 8 నెలల కుమారుడు హర్షిత్‌నాయక్ గుండెపోటుతో మరణించగా సోమవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ఆదివాసి నాయకులు రాజు నాయక్, శంకర్‌నాయక్, బీక్ నాయక్, శ్రీశైలం, నర్సింహ పాల్గొన్నారు.



మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మెనూ ప్రకారం నాణ్యతాప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని , లేనిచో చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు.సోమవారం భువనగిరి మండలకేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు వండే విషయంలో పరిశుభ్రత పాటించాలన్నారు.మధ్యాహ్నం భోజనంలో సరిపడా పప్పు, కూరగాయలు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెడ్‌మాస్టర్, పాఠశాల ఫుడ్ కమిటీకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? వారికి సరిపడా వండుతున్నారా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు.ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. బియ్యం మంచిగా వస్తున్నాయా అన్నం సన్నగా అయితుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వంట గదిలో ఎలుకలు తిరగకుండా బోన్లు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో రోజు తనిఖీలు జరుగుతూనే ఉంటాయన్నారు. బిల్లులు పెండింగ్ ఉన్నవని హెడ్మాస్టర్ తెలపగా స్పందించిన కలెక్టర్ విద్యాశాఖ అధికారితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వేగవంతం చేయాలన్నారు.విద్యార్థితో కలెక్టర్ కొద్దిసేపు ముచ్చటించి మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పార్లమెంతట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా వైఖరికి నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ త ం దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెల అంజయ్య మాట్లాడారు. దళిత, గిరిజన, అణగారిన వర్గాలు, వివక్షకు గురౌతున్న ప్రజలందరికీ న్యాయం జరగాలని, సామాజిక, రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల వ్యంగ్యంగా అమిత్‌షా మాట్లాడడం మంచిది కాదన్నారు.వెంటనే ఆయన్ను కేంద్రమంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, మండల కార్యదర్శి సభ్యులు కొండ అశోక్, ఎదునూరిమల్లేష్, మండలకమిటీ సభ్యులు మోటిఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, సిల్వేరు ఎల్లయ్య, కొండాపురం యాదయ్య, పాండాల మైసయ్య, జిట్టఅంజిరెడ్డి, కడారికృష్ణ, మచ్చుభాస్కర్, కొండమడుగుచంద్రయ్య పాల్గొన్నారు.

మోత్కూర్: దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, విద్వేషాలకు కారణమైన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు.మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో అమిత్‌షా వాఖ్యాలను ఖండిస్తూ, ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, వెండి యాదగిరి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..



మోత్కూరులో..

సంస్థాన్‌నారాయణపురం : రాజ్యాంగ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణయ్య, కొమ్ము మల్లేశం,శాఖ కార్యదర్శి ఉడుత గాలయ్యరైతు సంఘం నాయకులు లక్ష్మారెడ్డి,సత్తయ్యనీళ్ల అంజయ్య, భాస్కర్ రెడ్డి,చెరుకుపల్లి బజారు, సిరిపంగి అంజయ్య, రాచకొండ నరసింహ,రొమ్ముల గాలయ్య, కోడూరి అంజయ్య,ఇద్దయ్య,చింటూ పాల్గొన్నారు.

బీబీనగర్ : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను వెంటనే పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత పార్లమెంటులో బీఆర్.అంబేద్కర్‌ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హెూంమంత్రి ఆమితుషాను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, నాయకులు బండారు శ్రీరాములు, నోముల ఎల్లారెడ్డి, జంగయ్య, సాయి ,పొట్ట ఈశ్వరమ్మ, నరసమ్మ, లక్ష్మీనరసింహ, శోభ, దేవమ్మ ,సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గుంటోజు



భువనగిరిలో..



బీబీనగర్‌లో..

శ్రీనివాస్‌చారి మాట్లాడారు. దళిత, గిరిజన, అణగారిన వర్గాలు, వివక్షతకు గురవుతున్న ప్రజలందరికి న్యాయం జరగాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల వ్యంగ్యంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడడం మంచిది కాదన్నారు. రాజ్యాంగం ద్వారా సర్వ హక్కులు కల్పించి, సమానత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్‌ను ప్రజలు దైవంగా భావిస్తారన్నారు. అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, గోశిక కరుణాకర్, రాగీరు కృష్ణయ్య, నాయకులు బత్తుల దాసు, తడక మోహన్, బోయ యాదయ్య, తొర్పునూరి మల్లేశ్, భావండ్లపల్లి స్వామి, బాతరాజు దశరథ, చీకూరి ఈదయ్య, ఆదిమూలం నందీశ్వర్, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, చింతకింది పాండు, చిరంజీవి, కస్తూరి లింగస్వామి, బత్తుల రమేశ్, తీగుళ్ల శ్రీనివాస్, నరేశ్, స్వామి పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో అందని మెరుగైన వైద్యం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్యం అందడం లేదని ,వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం ఆసుపత్రిలో సర్వే నిర్వహించి అనంతరం వచ్చిన సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.అనంతరం మాట్లాడారు. జిల్లా కేంద్రం ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందక హైదరాబాదు నగరానికి వెళ్లాల్సిన దుస్థితి ఉన్నదన్నారు. పేరుకే పెద్ద ఆసుపత్రి తప్ప వైద్య సేవలు మాత్రం శూన్యమని విమర్శించారు.ఆసుపత్రిలో సిబ్బంది కొరత, రోగులకు ఇచ్చే భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉన్నదని, కనీసం మౌలిక సదుపాయాలు కూడా జిల్లా కేంద్రం ఆస్పత్రిలో లేవని వారు అన్నారు.మెడికల్ కళాశాల పేరుతో కావలసిన సిబ్బంది రెండు వందలకు పైగా ఉంటే కేవలం యాభై మంది సిబ్బందితో ఆసుపత్రి నిర్వహణ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే రియాజ్, జిల్లా నాయకులు ఎండి సాజిద్, నెహాల్, గడ్డం అజయ్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-రామన్నపేట

పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగించాలని, సరైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా పయనించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నీలిమ సూచించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్‌కేసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయా ఉద్యోగ పోటీ పరీక్షల పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛంద సేవకురాలు డి.మహిత విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పట్ల అవగాహన కలిగిస్తూ ఆయా ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో సమగ్రంగా వివరించారు.అనంతరం పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జేసీ.బాబు, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.బ్రహ్మం, నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవన్నారు.ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతిశాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్రచర్యలు చేపట్టాలన్నారు.మానవతప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు.రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలన్నారు. రహదారి పక్కన చెత్తను పడేయకుండా చూడాలని, అవి ప్రమాదాలకు దతోరితీసే అవకాశాలు ఉండవని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కొత్తజాలలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో ఆదివారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.దాతల సహకారంతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు



చెప్పారు. జాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంధమల్లనర్సింహులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుడిగె పెంటయ్యగౌడ్, గంధమల్ల సురేష్, గంధమల్ల నర్సింహులు, నమిల మహేందర్‌గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, ఎర్రగోకుల జస్వంత్, సిల్వేరు బాలరాజుగౌడ్, నీరటి బాలనర్సయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, విఠల్‌నాయక్, ఠాగూర్,ధర్మేందర్‌సింగ్, మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల కేటాయింపులో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-రామన్నపేట

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రభుత్వం గ్రామీణ విలేకర్లకు ప్రాధాన్యతనిస్తూ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని రామన్నపేట మండల గౌరవ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు సోమవారం తహసీల్దార్ లాల్ బహదూర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20, 30 సంవత్సరాలుగా మండలంలో వివిధ దినపత్రికలలో విలేకర్లుగా పనిచేస్తూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేకపోవడం మూలంగా అద్దె ఇండ్లలో, శిథిలమైన ఇరుకు ఇండ్లలో నివాసం ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని శివనేనిగూడెం రోడ్డులో ఉన్న సర్వే నెంబర్ 247లోని ప్రభుత్వ భూమిలో స్థలాలను మంజూరు చేసి, ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రెస్‌క్లబ్ సభ్యులు అప్పం చెన్నకేశ్వర్, జినుకల శ్రీనివాస్, శ్యామల నాగరాజు, ముత్యాల రమేష్, దేవిరెడ్డి సత్తిరెడ్డి, నడిగోటి కృష్ణ, నడిగోటి నాగేష్, నోముల శంకర్ పాల్గొన్నారు.





ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

నవతెలంగాణ- వలిగొండ

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్ర కార్యాలయంలో సోమవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు మార్కెట్‌చైర్మెన్‌తో పాటు వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి రైతులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

దున్నేవారికి భూమి, కుటుంబాన్ని పోషించుకోవడానికి ఉపాధి, శ్రమకు తగ్గ వేతనము వచ్చిననాడే అన్ని వర్గాలలో ఆర్థిక సమానత్వం వస్తుందని, అందుకు పేదలు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యకల శ్రీశైలం అన్నారు.బొమ్మలరామారం మండలంలో ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మండలంలో పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారుతున్నారని విమర్శించారు.రోజురోజుకు ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలను మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు.దీంతో పనిచేసుకొని జీవించడానికి ఉపాధి లేక ఉన్న ఉద్యోగాలు పోయి కార్మికుల ఇబ్బందులు పడుతున్నారని మరోపక్క వ్యవసాయరంగం దెబ్బతిని దానిమీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు, పేదలు, నిరుపేదలు అనేక అవస్థలు మండలంలో ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో మల్లేష్ రమేష్, బాలకృష్ణ, వినోద్ ,మధు ,నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వంటావార్పు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించి, నిరసన తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ప్రభుత్వం దితగివచ్చి డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె ఆపే ప్రసక్తి లేదని నినదించారు.సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి భోజనం చేశారు.14 రోజులుగా సమ్మె ఉధృతంగా సాగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం విచార కరమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పాండు, తిరుపతి, నాగార్జున పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డులో అడ్వయిజర్ కమిటీని ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో సోమవారం యాదాద్రి భువనగిరి బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు గోరిగె సోములు ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, కార్మిక శాఖ మంత్రిని ప్రకటించాలని, జిల్లాలో ఈసీఎల్ డి సిఎల్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు వంగాల మారయ్య, పట్టణ అధ్యక్షులు ఎస్‌కె.శ్రీను, సిహెచ్ ఆనంద్, రుద్రవెల్లి నరసింహ, నాగరాజు, అనిత, భాగ్య పాల్గొన్నారు.

సీఆర్‌జీల సమస్యలను పరిష్కారించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేజీబీవీ సమగ్ర శిక్షణ అభియాన్ ఉద్యోగుల, ఆశ్రమ పాఠశాలలలో సీఆర్‌జీల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు , జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం సమ్మె చేస్తున్న కేజీబీవీ



సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, సహాయకార్యదర్శి కాంతి విక్రమ్, సభ్యులు రాజు కుమార్,ప్రదీప్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

వలిగొండ ఆవాస గ్రామమైన మల్లేపల్లి గ్రామానికి చెందిన గొల్ల నరసింహ ఇటీవల మృతి చెందారు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఐటి పాముల రవీంద్ర సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.6వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు రాపోలు శ్రీనివాస్ పల్లెర్ల సుధాకర్ రామచంద్రు తదితరులు ఉన్నారు



4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

మంగళవారం | డిసెంబర్ 24, 2024 | www.navatelangana.com

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్

నవతెలంగాణ-మఠంపల్లి



రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడారు.వచ్చిన ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం రైతులకు ఇప్పటికే 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందని,సన్న రకం ధాన్యానికి మద్దతు ధర పైన 500 రూపాయల బోనస్ కల్పించిందని తెలిపారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయనుందని ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రభుత్వం చెప్పిన నేపథ్యంలోరైతుల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

తహసీల్దార్ ఆఫీస్ స్వీపర్స్‌కు పెండింగ్ వేతనాలివ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వ తహసీల్దార్,ఆర్డీవో కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్‌కు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులతో కలిసి నిరసన తీయజేసి అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వారికి ఇస్తున్న వెయ్యి రూపాయల వేతనంతో ఎలా కుటుంబం గడుస్తుందని కనీస



వేతనం 18,000/ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ , ఎమ్మార్వో కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ తల్లి దండ్రులు చేసిన పనిని వారసత్వంగా గత నలభై సంవత్సరాలుగా పనిచేస్తూనే ఉన్న వారికి కనీస వేతనం లేదని కేవలం 1000 నుండి 1500 రూపాయలు మాత్రమే ఇస్తూ అదికూడా ఆరు నెలలుగా పెండింగ లో ఉన్నాయని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెరిగిన ధరలు వారి సర్వీస్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కనీస వేతనం కనీసం రూ.18వేలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య శంకరమ్మ జిల్లా నాయకులు లక్ష్మి, పారిజాత,భాగ్యమ్మ,నర్సమ్మ ,మల్లేష్,చంద్రకళ, వసంత, రాములమ్మ మైసమ్మ పాల్గొన్నారు.త

25న నల్లగొండలో ఆశా వర్కర్ల బస్సు యాత్ర బహిరంగ సభ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సిహెచ్ లక్ష్మీనారాయణ జిల్లా గౌరవ అధ్యక్షులు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆశా బస్సు యాత్ర ఈనెల 25న నల్గొండకు వస్తున్న సందర్భంగా జరిగే ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్‌జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ సోమవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 31తేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సు జాత ఈనెల 25 కు నల్గొండకు రానున్నదని ఈ సందర్భంగా కోమటిరెడ్డి ప్రతిక్ రెడ్డి జూనియర్ కాలేజీ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని,ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేల పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆశాల బస్సుజాత ఈనెల 25న నల్గొండకు రానున్న ఆశలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రమాదకర గుంతకు మరమ్మతులు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తాటికల్ రోడ్డులో పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న దుంతకు వెంటనే మరమ్మత్తులు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ డిమాండ్ చేశారు సోమవారం ఆయన ప్రమాదకర గుంతను పరిశీలించి మాట్లాడారు నకిరేకల్ నుండి నల్లగొండ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయన్నారు. కానీ ఈ రోడ్డుపై ప్రమాదకరంగా గుంత ఏర్పడిన కూడా మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తక్షణమే మునిసిపల్ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు టైంస్కూల్ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-హాలియా



ఈనెల 26,27,28,29 తేదీల్లో కోర్బ జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు నుండి టైం స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న సముక్త ఎంపికైంది. సోమవారం పాఠశాలలో విద్యార్థినిని పాఠశాల డైరెక్టర్స్ నులక రవీందర్ రెడ్డి,మంద నరేందర్ రెడ్డి కత్తి కోటిరెడ్డి,పిఈటీ అభినందించారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం194 మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 6 నుంచి ఆన్‌లైన్ దరఖా స్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ మేరకు పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. వివరణాత్మక నోటిఫికేషన్ సోమవారం జారీ చేస్తామని మోడల్ స్కూల్ అదనపు సంచాలకుడు శ్రీనివాసాచారి తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 6వ తరగతిలో అన్నీ సీట్లకు ప్రవేశాలు ఉంటాయని, ఏడు నుంచి పదో తరగతి వరకు మాత్రం ఆయా స్కూళ్లలోని ఖాళీల ఆధారంగా భర్తీ చేస్తామని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఈడబ్ల్యు ఎస్ కేటగిరీ విద్యార్థులు ?125, ఓసీలు రూ.200 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించి, అప్లై చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తి కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

వర్గీకరణతో మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని జాతీయ నాయకుతలు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బూడిద జానిమాదిగ అన్నారు. సోమవారం, యాదగిరి గుట్ట మండలం చోల్లేరు గ్రామంలో ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలనుండి ఎన్నో పోరాటాలు ఎన్నో మిలిటెంట్ ఉద్యమలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు.వర్గీకరణ అంశం చివరి దశ లో ఉందదన్నారు.మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వచ్చే నెలలో జరిగే లక్ష



డప్పులు వెయ్యి గొంతులు భారీ ప్రదర్శన చేవ ట్టబోతున్నామన్నారు. అతి త్వరలో జరిగే ప్రదర్శనను విజయవంతం చేయాలనీ అన్ని గ్రామాలలో నూతన కమిటీలను వేస్తున్నామన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా వద్దిగాళ్ల ప్రశాంత్ మాదిగ, అధికార ప్రతినిధిగా వద్దిగళ్ళ రాజు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా వద్దిగళ్ళ శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా చింతకింది సాయికిరణ్, మాదిగలను నియమించారు. ఈ కార్యక్రమంలో వద్దిగళ్ళ రాజు మాదిగ, మండల ఉప అధ్యక్షులు గోపి నాగరాజు మాదిగ, సీనియర్ నాయకులు ఒద్దిగళ్ల పాపయ్య డప్పు మురళి మాదిగ, మీసాల జగదీష్ మాదిగ, మీసాల మహేష్ మాదిగ, మీసాల శివమాదిగ, మీసాల చందు మాదిగ, చింతకింది రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో ఎదురుచూపులే

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండా వెంకన్న, చౌగాని సీతారాములు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఏడాది పాలనలో కార్మికులు, కర్షకులు, ప్రజలకు ఎదురుచూపులే అయ్యాయని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు కొండా వెంకన్న, చౌగాని సీతారాములు అన్నారు. సోమవారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సంక్షేమ పథకాల అమలు పట్ల నిర్లక్ష్యమే చూపుతున్నదన్నారు. దీంతో ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా బతుకుదెరువు కోసం తాటిచెట్లు ఎక్కి కుటుంబాల్ని పోషించుకుంటున్న వారి జీవనం రోజు రోజుకూ ప్రశ్నార్ధకమ వుతున్నదన్నారు.జిల్లాలో కల్లు గీత సొసైటీలు 322 ,టి ఎఫ్ టి లు 120 ద్వారా సభ్యత్వం కలిగిన వారు 25 వేల మంది ఉన్నారన్నారు. వృత్తి చేస్తూ సభ్యత్వం లేనివారు ఇంకా అనేక.మంది ఉన్నారని తెలిపారు. సుమారు 30 వేలు కుటుంబాలు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నాని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ ఏడాదిలో గీత కార్మికులకోసం సర్కార్ చేపట్టిన చర్యల్ని ఓసారి పరిశీలిస్తే ఆశ్చర్యంతో పాటు ఆందోళన కూడా కలుగుతుంన్నారు.. ఎందుకంటే, వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును తప్ప మిగతా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల మందికి ఇచ్చి



చేతులు దులుపుకుందన్నారు. ఎన్నికల ప్రణాళికలో వృత్తిలో ప్రమాద వశాత్తు చనిపోయినవారికి, వికలాంగులైన వారికి నెలరోజులలోపు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, పరిహారాన్ని కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచుతామని ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. ప్రమాదాలు జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి ఇస్తున్న తక్షణ సహాయం దహనసంస్కారాల కోసం రూ.25వేలు, గాయాలైనవారికి రూ.10వేలు బడ్జెట్ లేదనే పేరుతో నిలిపేశారని ఇది సమంజసమేనా అని ప్రశ్నించారు. యాభై ఏండ్లు నిండిన గీత కార్మికులకు ప్రస్తుత మిస్తున్న రూ.2వేల పెన్షన్‌ను చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలకు పెంచుతామని ప్రకటించినా అమలుకు నోచలేదన్నారు. ఈ ఏడాది పాలనపై సమీక్షించుకుని ఇప్పటికైనా గీతకార్మికుల సమస్యల్ని పరిష్కరిం చేందుకూ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

రైతు భరోసా, రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా పెండింగ్లో ఉన్న రైతు భరోసా, రైతు రుణమాఫీలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తిప్పర్తి మండలం లోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు రుణమాఫీ పెండింగ్లో ఉన్న రైతుల రుణమాఫీని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కొన్ని సాంకేతిక లోపాల వల్ల రుణమాఫీ కానీవి కూడా పరిశీలించి వెంటనే ఒకే సారి రెండు లక్షల వరకు ఉన్న రుణమాఫీని అందరికీ వర్తించేటట్టు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు లేని



పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం సిఐటియు మండల కన్వీనర్ భీమగాని గణేష్ మంత్రాల మంగమ్మ మైల సైదులు కోట్ల గోవర్ధన్ రెడ్డి అంజయ్య ప్రతాప్ రెడ్డి శరత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు అందరు సహకరించాలి: ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసంఅన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాం గ్రెస్ నాయకులు, పోలీసులు, మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ అవగాహణ ర్యాలి నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రదర్శన చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఆసియా ఖండంలోనే వ్యాపారంపరంగా అగ్రగామిగా నిలిచిన మిర్యాలగూడలో ప్రధానంగా సాగర్‌రోడ్డు ఒక్కటే ఉండడం వల్ల నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుందన్నారు. లక్షలాది మంది నిత్యం మిర్యాలగూడకు వచ్చి పోతుండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతుందని, ప్రధానంగా ఆయా షోరూంలు, కార్యాలయాలు, బ్యాంకుల వద్ద పార్కింగ్‌లులేకపోవడంతో రోడ్లపైనే వాహనాలను నిలుపుతున్నారని, దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్థులు, వీధి వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతుగా సహకారం అందించాలని కోరారు. . కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్, సీఐలు కరుణాకర్,నాగార్జున, ఎస్‌ఐలు రాంబాబు, సైదిరెడ్డి, కాంగ్రెస్‌నాయకులు చిలుకూరి బాలు, జలంధర్‌రెడ్డి, దేశిడిశేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, పొదిల శ్రీనివాస్,శంకర్‌రెడ్డి, ఎండి.జాని, రామకృష్ణ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మోత్కూర్

ఈనెల 28 నుండి మూడు రోజుల పాటు నల్లగొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినేనిపల్లి వెంకటాచారి కోరారు. సోమవారం మోత్కూరు ప్రాంతీయ కార్యాలయంలో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనంలో వెంకన్న, అరూరు ఎల్లయ్య, పులకరం వెంకటేశ్ ,అన్నారం సత్తయ్య, దడిపల్లి శ్రీనివాస్,తొర్ర ఉప్పలయ్య, యామగాని బుగ్గయ్య ,ఎర్రవెల్లి శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతీ విద్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

క్రైస్తవ సోదరుల పవిత్రమైన క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియంవిద్యాలయంలో విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలతో, క్రిస్మస్ పండుగ విశిష్టతను తెలియజేసే చిత్రలేఖను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పంజాల నరసయ్య గౌడ్ పండుగ విశిష్టతను, గొప్పదనాన్ని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ కె ఐలయ్య ఉపాధ్యాయులు విష్ణు, యాసీన్, సుధాకర్,లలిత, సంతోష, మహేశ్వరి,మాధవి, ఆదర్శ గంగా,శైలజ,కృష్ణవేణి,మమత,అప్రజిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ టోర్నమెంట్లో ఖోఖో క్రీడాలో రాష్ట్రస్థాయికి మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఐదుగురు క్రీడాకారులు సోమవారం ఎంపికైనారు. ఎంపికైన వారిలో పసుపులేటి రామాంజనేయులు, బాదావత్ నాగు, చిన్నపంగు వినయ్, బాదావత్ నాగరాజు, శిరంశెట్టి కావ్యలు ఉన్నారు. సూర్యాపేట జిల్లా స్థాయిలో కూచిపూడి క్రీడాకారులు ద్వితీయ బహుమతి అందుకోవడం జరిగింది. అందులో భాగంగా క్రీడాకారులకు సర్టిఫికెట్ ఇచ్చి సన్మానించడం జరిగింది. కూచిపూడి గ్రామం నుండి కోకోలో రాష్ట్రస్థాయికి ఎంపిక చావడంతో గ్రామస్తులు, పలువురు నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కూచిపూడి కార్యదర్శి జానీ పాషా, హెడ్మాస్టర్ శ్రీదేవి , పిడి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రయివేటు టీచర్లకు రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

ప్రభుత్వ పథకాల్లో ప్రయివేటు టీచర్లకు రిజర్వేషన్లు కల్పించాలని టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే నరసింహారావు అన్నారు. సోమవారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి 2న సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల గౌరవ సన్మాన సభ పోస్టర్ ను జిల్లా కన్వీనర్ నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక కోదాడ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ త్రివేణి డిగ్రీ కళాశాలలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి గౌరవ సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సన్మాన సభ జనవరి రెండవ తేదీ 2025న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం సూర్యాపేట యందు మధ్యాహ్నం మూడు గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి డిగ్రీ కళాశాల మరియు బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్స్ సిరికొండ శ్రీనివాస్ బెజ్జంకి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షర్పు రమేష్ నాగమణి మధు ఉదయ్ పాల్గొన్నారు.

ధీర వనితలుగా తేజ విద్యాలయ చిన్నారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కొమరుబండ గ్రామంలోని తేజా విద్యాలయ విద్యార్థులు హైదరాబాదులోని ఆక్స్ఫర్డ్ స్కూల్ వేదికగా ధీరవనితల, నారీమణుల వేషధారణలకు చిన్నారులు ప్రాణం పోశారని ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. భారత దేశ ఖ్యాతి ప్రపంచానికి చాటిన 256 మంది భారతీయ నారీమణుల చరిత్రను ధీర వనితలు పుస్తకరూపంలో తీసుకువచ్చి దాని పేరు శిరోస్‌గా నామకరణం చేసారు. పుస్తకాన్ని హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని ఆక్స్ఫర్డ్ స్కూల్ వేదికగా 256 మంది భారతీయ నారీమణుల వేషధారణ విద్యార్థినులతో చేయించడం జరిగింది. తేజ విద్యాలయ చిన్నారులు (15) మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు వివిధ రంగాల్లో ఖ్యాతి గడించిన నారీమణుల పాత్రలకు వేదిక మీద ప్రాణం పోసారు. మ్మొత్తం (256) మంది విద్యార్థుల్యులో అద్భుతమైన ప్రతిభ చూపిన 32 మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల విలువైన పుస్తకాలు బుక్ ఎగ్జిబిషన్లో కొనడానికి నగదు రూపంలో కూపన్ బహుమతిగా అందించారు. తేజ విద్యాలయ విద్యార్థులు(3) ముగ్గురు నిరంజన్ సాయి విజ్ఞత, శ్రేష్టలు బహుమతులు సాధించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే తేజ విద్యాలయ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం వలన వారికి ప్రాపంచిక జ్ఞానం తో పాటు జీవన నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం దొరికిందని ప్రిన్సిపాల్ రమాదేవి వివరించారు. విద్యార్థులను ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సహకరించిన తల్లిదండ్రులకు , తయారు చేసిన నాగమణి , విద్యలను ప్రిన్సిపాల్ రమాదేవి, డైరెక్టర్ సోమిరెడ్డి అభినందించారు.



ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ ఇన్‌చార్జి వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనుస్థానా యోగా వేదాంత శిక్షణా ట్రస్ట్ చైర్మన్, ఫౌండర్ టి.నరసింహారెడ్డి సహకారంతో యోగా శిక్షణను విజయవంతంగా పాఠశాలలో నిర్వహించి నట్లు ప్రిన్సిపల్ వీరబాబు తెలిపారు. ర్వహించారు.త్వరలో జరిగే వార్షిక పరీక్షల ఒత్తిడిని తట్టుకొని నిలబడే విధంగా వారికి అనేక రకాల శిక్షణను ఇచ్చారన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేసినట్టు తెలిపారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, వజ్జే శ్రీనివాస్, గుడిపూడి వెంకటేశ్వర్లు, మొల్కాపూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా యాదగిరి

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ యాదగిరి సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా సోమవారం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నూతన కార్యదర్శిగా ఎన్నికైన దేవరకొండ యాదగిరిని తన ఎన్నిక పట్ల పార్టీ రాష్ట్ర నాయకులు తమ్మినేని వీరభద్రం మల్లు నాగార్జున రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

నేడు ఈసేవ కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్ నగర్

ఈనెల 24న స్థానిక న్యాయస్థానాల సముదాయంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధి ఈ సేవ కేంద్రంను వర్చువల్గా ప్రారంభించనున్నట్లు హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామిరెడ్డి తెలిపారు. హుజూర్ నగర్ కోర్టుతోపాటు తెలంగాణ రాష్ట్రంలో వివిధ కోర్టుల సముదాయము లలో 29 ఈ సేవ కేంద్రాలను ప్రధాన న్యాయమూర్తి వర్చువల్ గా ప్రారంభిస్తారని తెలిపారు ఈ సేవ కేంద్రాల వలన న్యాయ సహాయం ప్రజలకు త్వరగా చేరడంతో పాటు కోర్టులో జరిగే కార్యకలాపాలు ప్రజలకు చేరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు ఎమ్మెస్ రాఘవరావ పాల్గొన్నారు.

29న ఆశాల రాష్ట్ర బస్‌జాతాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి



ఆశాలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఆశాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్‌జాతా డిసెంబర్ 29 న భువనగిరి జిల్లా కేంద్రానికి వస్తున్న బస్‌జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం కోరారు.భువనగిరి జిల్లాకేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ముక్కెర్ల వెంకటమ్మ , కసగోని లలితల తో కలిసి బస్‌జాతా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలివ్వాలన్నారు.టీబీ,పోలియో సర్వేలకు ప్రభుత్వం పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ఆశాలు బస్ జాతాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు బోడ భాగ్య, మాయకృష్ణ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ , కసగోని లలిత ,ఆశా యూనియన్ పల్లెపాటి జ్యోతి, పుష్ప,కల్పన, లింగలక్ష్మి, ప్రమీల, అరుణ, సుజాత , శోభ, అనిత, సుజాత , హైమావతి పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ చేయాలని వినతి

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని అరూర్ గల గల పల్లె దవాఖానలో వైద్యులు లేక రోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని సోమవారం గ్రీవెన్స్ డే సందర్భముగా ఆరూర్‌కు చెందిన వారు కలెక్టర్ హనుమంత్‌రావుకు, జిల్లా వైద్యాధికారికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పల్లె దవాఖానలో 20 రోజుల నుండి వైద్యులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే ఖాళీగా ఉన్న వైద్యున్ని నియమించి, రోగుల బాధలు తీర్చాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో బండారు నర్సింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-అర్వపల్లి

సూర్యాపేట జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024 - జిల్లా పరిషత్ జాజిరెడ్డిగూడెం గ్రామం నుండి జిల్లా మొదటి బహుమతి పొంది, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకి ఎన్నికైన జాజిరెడ్డిగూడెం విద్యార్థులకు పాఠశాలలో బహుమతులు అందజేసి, హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడం కోసం రూ.3 వేలు పోలేబోయిన యాగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు అందజేశారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు అంజలి, దేవిశ్రీ, మహాలక్ష్మి, రేణుక, చందన, అభిషేక్, గౌతమ్, చందులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలేబోయిన కిరణ్, మధుకర్, ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ సైదులు, ఉపాధ్యాయులు పురుషోత్తం, ఎస్ మల్లిక, ఎస్ వెంకటేశ్వర్లు, ఇ రజిని, జి .జ్ఞానేశ్వరి, ఎల్ సైదులు, గ్రామస్తులు గట్టిగర్ల లింగమల్లు, పులిచర్ల రమేష్, నర్సింగ హరీష్, పోలేబోయిన వీరష్, సురేష్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి 27 సంవత్సరాలకే వీరమరణం పొందిన వడ్డే ఓబన్న విగ్రహ ప్రతిష్టకు జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొడిదల ప్రేమ్ కుమార్, శివరాత్రి రవిలు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బ్రిటిష్ వారు మన దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశించినప్పుడు రేనాటి నరసింహారెడ్డితో వెన్నంటి పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి చిహ్నంగా జనవరి 11న తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహించడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, నవీన్, గోపి, విజయ్, నాగేశ్వరరావు, బాలరాజు పాల్గొన్నారు.

మెనూ తప్పకుండా అమలు చేయాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూ ను తు .చా తప్పకుండా అమలు చేయాలని,వసతి గృహాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి. బాలమాయ దేవి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని ,బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదులను, డైనింగ్ ను, స్టోర్ రూమ్ లను ,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురుగులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు .కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియా ను



చూశారు. విద్యార్థినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని? బాగా వండుతున్నారా ?అని అడిగారు. సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం,మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని , మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.అక్కడ వంటగదిని తనిఖీచేసి విద్యార్థులతో మాట్లాడారు. వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలన్నారు. మెడికల్ చెకప్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి సంక్షేమ హాస్టల్ ఆర్ సి ఓ, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు .

మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



- పే రోల్ ఐడి తక్షణమే కేటాయించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ

నవతెలంగాణ -క్లాక్ టవర్

విద్యాశాఖ సమగ్ర శిక్ష లో ట్రైప్ ఫోర్ కేజీబీవీ మోడల్ స్కూల్ అటాచ్డ్‌గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం, కుక్కింగ్ వర్కర్స్‌కు పే రోల్ ఐడి ఇచ్చి 26 వేల కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్ష లో భాగంగా ట్రైప్ ఫోర్ కేజీబీ మోడల్స్ స్కూల్ అటాచ్డ్ గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న కేర్ టేకర్, ఏఎన్ఎం, కుకింగ్ వర్కర్స్ 2015 నుండి 10 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని వీరికి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 192 గర్ల్స్ హాస్టల్ లో సుమారు1200 మంది 24 గంటలు పనిచేస్తున్నారని వీరికి పే రోల్ ఐడి ఇచ్చి 26 వేల కనీస వేతనం ఇవ్వాలని, వీరందరినీ విద్యా శాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,, ఆరోగ్య ,జీవిత బీమా 10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ నాయకులు ఎస్ జ్యోత్స్న,జె మీనాక్షి, కె జానకమ్మ,పార్వతమ్మ భాగ్యమ్మ, జయలక్ష్మి, సిహెచ్ మాధవి, ఎం కావ్య పాల్గొన్నారు.

పద్మశాలి మహాజన సంఘం రేవనపల్లి నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలో రేవనపల్లి లోపద్మశాలి మహా జన సంఘం నూతన కమిటీ ఎన్నిక భూధాన్ పోచంపల్లి పద్మశాలిమహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్ సీత సత్యనారాయణ, మాజీ చైర్మెన్ కర్నాటి పాండు,మున్సిపల్ కౌన్సిలర్ గుండు మధు, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ రమేష్,కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్, చేనేత కార్మిక సంఘం నేత భూషణ్, కొంగరనరసింహ, తదితరుల సమక్షంలో నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.కమిటీ నూతన అధ్యక్షునిగా నోములరఘు, ఉపాధ్యక్షులుగా గుర్రం లక్ష్మీనారాయణ, గుండు రాజు, ప్రధాన కార్యదర్శిగా కొంగరి వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చిలువేరు శంకర్ దాస్, కోశాధికారిగా వనం వెంకటేశంతో పాటు కార్యవర్గ సభ్యులుగా పలువురు నియమితులయ్యారు.నూతన కమిటీచే సీత శ్రీరాములు ప్రమాణస్వీకారం చేయించారు.

చేయూత పింఛన్లను సకాలంలో అందించాలి

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ కుర్ర గోపి యాదవ్

నవతెలంగాణ-గరిడేపల్లి



రాష్ట్రంలో చేయూత పింఛన్లను సకాలంలో పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ కుర్ర గోపి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పింఛన్లు సకాలంలో రాక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ దారుల ఇబ్బందులను గుర్తించి సకాలంలో పింఛన్లు పంపిణీ చేయాలని లేకుంటే తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.అలాగే వికలాంగులకు ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా పెంచుతామన్న 6000 రూపాయలు పింఛన్లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి,మండల నాయకులు నల్గొండ నరసింహులు, శివ, శశి పాల్గొన్నారు.

పట్టణ నడిబొడ్డున రోడ్డు ఆక్రమణ

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున రోడ్డు ఆక్రమించి అరుగులా నిర్మాణం చేసిన మున్సిపల్ అధికారులు గాని ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడానికి కరువయ్యారు. పట్టణంలోని తెలంగాణ చౌరస్తా నుండి శివాలయంకు వెళ్ళే రోడ్డులో ప్రారంభంలో ఉన్న రాఘవ థియేటర్ శ్రీలత లాడ్జి మధ్య రోడ్డుపై శ్రీలత లాడ్జి యజమాని దక్షిణం వైపునా గోడ వెంట రోడ్డుపై సుమారు 2అడుగుల మేర ముందుకు వచ్చి చిన్న అరుగు నిర్మించారు. ఆ రోడ్డు శ్రీలత లాడ్జి వద్ద 33 అడుగులుంటే కొద్ది దూరం వెళ్ళాక ఒక చోట 40, మరో 50 అడుగుల వెడల్పు ఉంది. ఈ రోడ్డుపై వ్యాపార సంస్థలు, చర్చి, దేవాలయాలు, మసీదులున్నాయి. భారీ ట్రాఫిక్ ఉండే రోడ్డు ఇప్పటికే ఇరుకుగా ఉందంటే రోడ్డును ఆక్రమించడం వల్ల మరింత ఇరుకుగా మారింది. రాకపోకలకు మరింత ఇబ్బందికరంగా మారిందని ప్రజలు అంటున్నారు. వెంటనే రోడ్డు ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బందారం శ్రీనివాస్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

డిసెంబర్ 24 మంగళవారం యాదగిరిగుట్ట డిపోలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని డిపో పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమంలో డిపో పరిధిలోని ఆర్టీసీ సేవలను, ఇబ్బందులను తెలియజేయాలని కోరారు.డిపో పరిధిలోని ప్రయాణీకులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి 9959226310కు ఫోన్ చేసి మీయొక్క సలహాలు,సూచనలు తెలపాలన్నారు.

మ్యాథమెటిక్స్‌డే

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం నాడుమ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతుల 40 మందివిద్యార్థులు గణిత ఉపాధ్యాయుల సహకారంతో తమ మేధస్సుకు పదును పెట్టి తయారుచేసి వివరణలతో సహా ప్రదర్శించిన వివిధ చిత్రపటాలు, ప్రాజెక్టులు, మోడల్స్, గణిత విన్యాసాలు అబ్బురపరిచాయి ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సిహెచ్ సుధాకర్ రెడ్డి ,ఏ వెంకటరాజు ,ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్ ,ఎస్ శ్యామల ,కే శేషగిరి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం లక్ష్మి ,జి రాజు ,రేణుక, శిరీష ,సౌజన్య పాల్గొన్నారు.

పెండింగ్ పనులపై దృష్టి సారించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పెండింగ్ లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సారించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు.జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనాతన 108 అంబులెన్స్ లు మంజూరు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. పెండింగ్లో ఉన్న వివిధ



ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు.సోమవారం (83) మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు,పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరవీందర్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

దశలవారీగా సమగ్రాభివృద్ధి: ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని చిట్యాల టు భువనగిరి రోడ్డులోని డివైడర్ పై ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లను ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట పట్టణంపై ప్రత్యేక అభిమానం ఉందని, అదే శ్రద్ధతో దశలవారీగా సమగ్ర అభివృద్ధి చేయడానికి ఒక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగుతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమకుమార్‌రెడ్డి సహకారంతో ధర్మ రెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలకు సుమారు రూ.25 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే కాల్వల నిర్మాణాన్ని పూర్తి చేసి రైతుల్లో ఆనందం నింపుతామని తెలిపారు. అనంతరం క్రిస్మస్ వేడుకలలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూల, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు



సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజారెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, మహమ్మద్ జమీరోద్దీన్, అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సింహారెడ్డి,గాదే శోభారాణి, నల్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదూరి జ్యోతి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, బి. ప్రభువరకుమార్, కొత్తపల్లి అబ్రహంకుమార్, జెఎస్ మార్టిన్, రేపాల ప్రకాష్, బట్టిసంతోష్, నల్ల వెంకటరెడ్డి, పిట్ట వెంకటరెడ్డి, మోటే రమేష్, కొమ్ము శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పుష్ప-2 సినిమాపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పుష్ప 2 సినిమాలో పోలీసులను కించపరిచే విధంగా, సన్నివేశంలో ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్‌లో ఉండగా ,స్విమ్మింగ్ పూల్‌లో ఉచ్చ పోయడం వంటి సన్నివేశాలను తొలగించాలని కోరుతూ, సినిమా డైరెక్టర్ సుకుమార్, నటుడు అల్లు అర్జున్ ప్రొడ్యూసర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ గోవింద్‌రెడ్డికి ఫిర్యాదు చేశామని ఉమ్మడి నల్లగొండ , వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సోమవారం తెలిపారు. థియేటర్‌కు వెళ్లి సినిమా చూశానని, సినిమాలో కొన్ని సన్నివేశాలు దారుణంగా ఉన్నాయన్నారు. పోలీసుల పట్ల చిన్నచూపు చూసే విధంగా, గంధపు చెక్కల స్మగ్లర్ ,పెద్ద హీరోగా స్మగ్లర్ వచ్చి పోలీస్ ఆఫీసర్ కారును ఢీ కొట్టి పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్‌పూల్‌లో పడిపోయిన తర్వాత ఏకంగా స్విమ్మింగ్ పూల్‌లోనే పుష్ప టు సినిమా హీరో అల్లు అర్జున్ ఉచ్చపోయడం పోలీసులను చాలా అవమానించడమేనన్నారు. మంచి సినిమాలను ప్రోత్సహించి, పదిమందికి ఉపయోగపడే సినిమాలను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

క్రీస్తు బోధనలు ఆదర్శప్రాయం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి



ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రిస్మస్ సంబరాల్లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారికంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రజల ఆకాంక్ష మేరకే రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జెడ్పి సీఈవో అప్పారావు,తాహసిల్దార్ పి .దయానంద్, ఎంపీడీవో శేషు కుమార్, తో పాటు ఎనిమిది మండలాల తాహసిల్దార్ లు, ఎంపీడీవో లు, సింగిల్ విండో చైర్మన్లు,తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూయ, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్, వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,పాస్టర్ల చైర్మన్ స్వామి దాస్ యాదవ్, గౌరవాధ్యక్షులు డానియల్, అధ్యక్షుడు పరంజ్యోతి, ఉపాధ్యక్షులు శ్రీ మోన్, కార్యదర్శి సుధీర్ పాల్గొన్నారు.

రైతుల జీవితాలకు భరోసా లేకుండా పోయింది

- మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్ నగర్

రాష్ట్రంలో రైతుల జీవితాలకు భరోసా లేకుండా పోయిందని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సరిహద్దుల్లో దేశానికి రక్షణగా కాపలాగా ఉన్న సైనికులు ఎంత ముఖ్యమో దేశానికి అన్నం పెట్టే రైతు కూడా అంతే ముఖ్యమన్నారు. రైతు దేశానికి వెన్నెముక లాంటి వాడని అటువంటి రైతు కుటుంబాలకు భరోసా లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఆర్థిక స్థితిగతులపై మరిన్ని సర్వేలు చేసి రైతుకు ఆర్థిక భరోసా కనిపించే పథకాలు తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. అప్పుడే దేశంలో రైతుల ఆత్మహత్యలు ఆగుతాయన్నారు. రైతు వేసిన పంటలకు బీమా పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. డిసెంబర్ 23 రైతు దివాస్ దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారని మాజీ భారత ప్రధాని చరణ్ సింగ్ పోరాటాల ఫలితంగా అని జమీందారు వ్యవస్థ రద్దు కావటం కవులు దారి చట్టం అమల్లోకి రావడం జరిగిందన్నారు. ఆయనను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న రైతు దినోత్సవం భారతదేశమంతా జరుపుకుంటున్నారని తెలియజేశారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ - చండూరు



అక్రమంగా ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాని బీజేపీ మండల అధ్యక్షులు ముదిగొండ అంజనేయులు అన్నారు. బంగారిగడ్డ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ ఆ పార్టీ మండల శాఖ అధ్వర్యంలోసోమవారం ఆర్డీఓ కార్యాలయంలో, తహశీల్దారు దశరథకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007లో బంగారిగడ్డ గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదల కోసం సర్వే నెంబర్ 24లో ప్రభుత్వం భూమి కోనుగోలు చేసి వారికి పట్టాలు పంపిణీ చేసిందన్నారు. ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా పుట్ట కన్నయ్య అనే వ్యక్తి రేకుల షేడు నిర్మాణం చేసి, దానిలో చర్చిని నడిపిస్తున్నారన్నారు. అక్రమించిన భూమిని పట్టా దారులకు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమటి వీరేశం, మండల నాయకులు భూతరాజు శ్రీహరి, పెన్నింటి నరేందర్రెడ్డి, నకరెకంటి లింగస్వామి, నలపరాజు యాదగిరి, మాధగోని నాగార్జున, బీజేవైఎం నాయకులు, భూతు అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేకవిధానాలకు నిరసనగా సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కొల్లు రాజయ్య అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్, కొల్లు రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతీసుకు వచ్చిన నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని విరమించుకోవాలని కోరారు. కిసాన్ మోర్చా అఖిలభారత నాయకుడు జగజీత్ సింగ్ దల్లేవాల్ నిరాహార దీక్షను ఆయనతో కేంద్ర ప్రభుత్వము చర్చలు జరిపి విరమింపజేయాలని, ఆందోళన చేస్తున్న కిసాన్ మోర్చా 120 మంది నాయకులపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలని నోయిడా లోనిర్బంధించిన రైతు ఉద్యమ నాయకులను నోయిడా లక్సార్ జైలు నుండి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని పార్లమెంటులో వెంటనే తేవాలన్నారు.పంజాబ్ సరిహద్దులో రైతుల పోరాటంపై అణచివేతను ఆపాలని, రైతు సంఘాలతో తక్షణమే చర్చలు జరపాలని కోరారు. అనంతరం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మామిడాల బిక్షపతి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు జనార్ధన్, కేమిడి ఉప్పలయ్య సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ తీసుకొచ్చిన నూతన వ్యవసాయ



మార్కెట్ విధానం దేశ ప్రజలకు హానికరమైనదని రైతాంగాన్ని నిలువుదపిడి చేసేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. నరేంద్ర మోడి రెండేండ్ల కింద దేశ ప్రజలకు , రైతులకు క్షమాపణలు చెప్పి మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారని-కానీ దొడ్డిదారిన మళ్లీ ఆ నల్ల చట్టాలను తీసుకువచ్చే చర్యలను రైతాంగం ప్రతికతించాలని పిలుపునిచ్చారు.రైతుఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ హనుమంతరావుకు రైతు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి కల్లెపుఆడవయ్య,నమిలే అంజి బాబు,జర్క దయాకర్‌రెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, ఏషాల అశోక్,గూడూరు అంజిరెడ్డి, ఆంజనేయులు, రాజయ్య, రేకల శ్రీశైలం,మచ్చ భాస్కర్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి,పాండాల మైసయ్య, బోనగిరి స్వామి, మల్లేశం, గుంటిపల్లి, సత్తయ్య, రామ్ నరసయ్య సోమన్న, కొమురయ్య, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బాల్య మిత్రునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 బ్యాచ్ పదవ తరగతి బాల్య మిత్రుడు ఇరుగు అంజయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని బాల్యమిత్రులు సోమవారం మండల కేంద్రంలో పాఠశాల వద్ద ప్రాథమిక వైద్య పరీక్షల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్య సమస్య నుండి కాపాడడం కోసం చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయం చేయడం పట్ల పలువురు అభినందించారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో నాటి బాల్య మిత్రులు సాబాది వెంకటరెడ్డి మహమూద్‌అలి, రామసాని మల్లారెడ్డి కట్టపోలోజు వెంకటేశ్వర్లు, రజాక్ పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్ గౌడ్

నవతెలంగాణ-చిట్యాల

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల సంగం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారగోని రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సూచనలతో నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి,నల్లగొండ సూర్యాపేట జిల్లాలకు సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల సంఘ కమిటీలను వేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కనకదుర్గమ్మ గుడి చైర్మన్ మారగోని అంజనేయులు గౌడ్ పాల్గొని మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకై కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పరశురాం గౌడ్, రేగులగడ్డ నరసింహ గౌడ్, కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్,కళ్లెం నరేందర్ గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, కొమ్మగిరి కృష్ణ గౌడ్, మేకల సురేష్ గౌడ్, పంతంగి శ్రీకాంత్ గౌడ్, ముద్దగోని హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

30న సీపీఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ - నాంపల్లి

భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 ఏండ్లు అయిన సందర్భంగా ఈ నెల30న నల్గొండలో ఏర్పాటు చేసే శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులకు, కర్షకులకు నిరంతరం అండగా ఉంటూ వారికి న్యాయం చేసేందుకు అనేక పోరాటాలు చేసిందని అలాంటి పార్టీని ప్రజలు గుర్తించుకోవడం అవసరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిపణి అంజచారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శులు ఊరు పక్క వెంకటయ్య, నేతాళ్ళ రాజు నాయకులు పల్లె సైదులు, కోరే సత్తయ్య, కోరే అంజయ్య, గిరి స్వామి, మహేష్, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మబంధు.. ఎప్పటికీ మీతోనే...!

నవతెలంగాణ -పెద్దవూర

నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలో గల వివిధ గ్రామాల్లో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు భోజనాలు సోమవారం పంపిణీచేశారు. త్రిపురారం మండలం లక్ష్మీపురం కల్లెమల రావులమ్మ, దుగ్గేపల్లి ఇరుగంటి మల్లయ్య,నిడమనూరు మండలం వల్లభాపురం గ్రామందుబ్బ కాశయ్య తిరుమలగిరి సాగర్ మండలం,తెట్టెకుంట,ఎరుకల గోపయ్య పెద్దవూర మండలం ఎనెమీది గూడెం,జలపాల పెద్ద లింగయ్య, సోమవారిగూ డెం వనం వెంకమ్మ నీలాయిగూడెం,జటావత్ పద్మ నాయక్ తిరుమలగిరి సాగర్ మండలం జాల్ తండా గ్రామాలకు చెందిన వారు మృతి చెందారు. ఒక్కొక్క కుటుంబానికి 100 భోజనాలు చొప్పున700 మందికి భోజనాలు పంపించారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇకనుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్బ్యాంకుగా నిలువబడుతున్న ఈ బ్యాంకు నూతన సంవత్సరం నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పిలవబడుతుందని ఆ బ్యాంకు మేనేజర్ బండారు బాలకృష్ణ తెలిపారు.నాగార్జున బ్యాంకుగా ప్రజలు తరచుగా పిలిచే ఈ బ్యాంక్ పేరు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సంవత్సరం నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా పిలువబడుతుందని చెప్పారు.ఈ నేపథ్యంలో ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు బ్యాంకు సేవలు పూర్తిగా నిలిపివేయబడతాయని వివరించారు.ఏటీఎం, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్ సేవలు కూడా పని చేయవన్నారు.

శకుంతలకు నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు బ్రహ్మచారి సతీమణి ఎల్లోజు శకుంతల అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నాయకులు అరూరి సత్తయ్య, కంధాటి పాండు రెడ్డి,బిఆర్ ఎస్ 9వ వార్డు ఇన్చార్జి ఆగు అశోక్ యాదవ్,ఎండీ జావిద్, చింతకుంట తిరుపతి రెడ్డి, రావుల చిన్న వెంకన్న లు శకుంతల పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లతో పాటు స్థలాలు ఇవ్వాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కోరారు.సోమవారం భువనగిరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఆయన పాల్గొన్నారు.లబ్దిదారుల కోసం జరుగుతున్న సర్వే పనులను పరిశీలించి సర్వేచేస్తున్న తీరును పరిశీలించి లబ్దిదారులను గుర్తించేలా చూడాలని కోరారు. ఇక్కడ నివాసిస్తున్న పేద ప్రజలు ఎన్నో ఏండ్ల కిందటి నుంచి ఇక్కడి లావుణి పట్టా భూములు కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిరుపేద కుటుంబాల పరిస్థితి దృష్టిలో పెట్టుకొని పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులు చల్ల కిషోర్కుమార్,భూషపక భిక్షపతి, పాదం సత్యనారాయణ,ఆన్లైన్ డౌన్లోడ్ ఇన్చార్జి కాకునూరి రాము ఉన్నారు..

నిరుపేద కుటుంబ వివాహానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన తులసిరాజు గతంలో అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన కుమార్తె నవ్య వివాహానికి సామాజిక కార్యకర్త బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పరమేష్ యువసేన తరపున సోమవారం రూ. 10వేల నగదును జెల్ల పరమేష్ అందజేశారు. అందజేసిన సందర్భంగా జెల్ల పరమేష్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్ యువసేన సభ్యులు మొగులగాని రాజు, కర్ణాకర్, మహేందర్, అశోక్, గణేష్, ప్రసాద్, భాస్కర్, కనకయ్య, మధు, మనోహర్, నాగరాజు, కమలాకర్, నగేష్, భాస్కర్, దేవి నర్సింలు, బాలు, జెల్ల బాల నరసయ్య, రాములు పాల్గొన్నారు.

20 వేలు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్న దాసరి స్వప్న ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయ్యింది. వారికి బిజెపి ఆధ్వర్యంలో 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు హనుమంత రెడ్డి, పట్టణ కార్యదర్శి శివ, కంచుకొమ్ముల వేణు పట్టణ ఉపాధ్యక్షులు మూలా రాజిరెడ్డి , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్ గారు, శక్తి కేంద్ర ఇన్చార్జి పాత కోటి సైదులు పాల్గొన్నారు.

11వ వార్డు సమస్యలు పరిష్కరించాలి- సీపీఐ(ఎం)

నవ తెలంగాణ -క్లాక్ టవర్

నల్గొండ పట్టణంలోని 11వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి ఆ పార్టీ 11వ వార్డు శాఖ సమావేశం శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య ఇంట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన ప్రాంతమైన ఈ వార్డు అభివృద్ధికి దూరంగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదన్నారు. డ్రెయినేజీ నిర్మాణం లేకుండా సీసీ రోడ్లు వేయడం ద్వారా మురికి నీరు బయటకి పోకుండా ఇంటి ముందే నిలబడి దుర్గంధం వ్యాపిస్తూ ప్రజలు అనారోగ్యాల గురవుతున్నారన్నారు. సి సి రోడ్డు వేసిన ప్రతిచోట డ్రైనేజీ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి యజమాని పేరుతో ఇంటి పన్ను డిమాండ్ నోటీసు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు పల్లె నగేష్, దండెంపల్లి మారయ్య, యాదయ్య, పెరిక కృష్ణ పామనగుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్స్ ప్రింటర్స్ ఐక్యతో కలిగి ఉండాలి

- జిల్లా అధ్యక్షులు జగన్నాథం

నవతెలంగాణ - చండూరు

ఫ్లెక్స్ ప్రింటర్స్ ఐక్యతో కలిగి ఉండాలనితెలంగాణ ఫ్లెక్స్ ప్రింటర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నలగొండ జిల్లా అధ్యక్షులు చిలుకూరి జగన్నాథం సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. సోమవారం మునుగోడు నియోజకవర్గ చండూరు మండల డివిజన్ పరిధిలోని ఫ్లెక్స్ ప్రింటర్స్ యజమానులు చండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఫ్లెక్స్ బ్యానర్ల తయారీ ముడి సరుకులు ధరలు పెరిగిన కారణంగా ఫ్లెక్స్ ప్రింటర్స్ యజమానులు పెంచిన ధరలకు అనుగుణంగా కస్టమర్లు సహకరించాలని కోరారు. ఫ్లెక్స్ ప్రింటర్ల యాజమానులకు ఐక్యతగా ఉండి సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.. అనంతరం చండూరు డివిజన్ పరిధిలోని ఫ్లెక్స్ ప్రింటర్స్ యజమానులు జిల్లా అధ్యక్షులు జగన్నాథం ను సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, అశోక్ కుమార్, ఆంజనేయులు, లక్ష్మణ్, నవీన్, శ్రీను, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నవతెలంగాణ -నల్లగొండప్రాంతీయ ప్రతినిధి

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

రేవతి కుటుంబానికి పూర్తి న్యాయం చేయండి

నవతెలంగాణ -నకిరేకల్

హైదరాబాద్ సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి న్యాయం చేయాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సినీ హీరో అల్లు అర్జున్ తను అనవసరంగా పతనం చేస్తున్నారని మాట్లాడడం చాలా బాధాకరమన్నారు. మృతి చెందిన రేవతి కుటుంబాన్ని అల్లు అర్జున్ నేటికీ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. చనిపోయిన రేవతి కుటుంబానికి పూర్తి బాధ్యత వహిస్తూ నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, మహేష్, గణేష్, అనుముల శ్రీకాంత్ ,సింహాద్రి, బండి శీను, నరేష్ పాల్గొన్నారు.

అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవెన్యూ శాఖ 36,జిల్లా పంచాయితీ శాఖ 6, హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ఫుడ్ సేఫ్టీ 1 వచ్చాయన్నారు. స్టేట్ ప్రజావాణిలో మన జిల్లాకు సంబంధిచిన దరఖాస్తులను కూడా పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.శాఖల వారీగా పూర్తి స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తామన్నారు.అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై పూర్తి స్థాయిలో ప్రతేక్య శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుట్ట మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందర్ని వెంటనే పర్మినెంట్ చేయాలని, వారికి కనీసవేతనం రూ. 26వేలివ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.రవిచంద్రన్, ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశం పేరబోయిన స్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యదర్శి కాలేపల్లి మహేందర్,ఏఐవై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, గుండు వెంకటేష్, మున్సిపల్ కార్మికులు పెరబోయిన స్వామి, సుదగాని ఐయ్యం, గడిపే జహంగీర్, కొన్నే ఐలమ్మ, సురుపంగా అండాలు, కలమ్మ, చంద్రకళ, రేణుక, జయలక్ష్మి, వెంకటేష్, ఈశ్వర్, రాజుపాల్గొన్నారు.

రైతులకు ఘన సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

జాతీయ రైతు దినోత్సవంను పురస్కరించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో గల రైతులను కార్యాలయ ఆవరణలో మరియు తిరుమలగిరి మార్కెట్ పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాల మూడు మిల్లుల వద్ద ఉన్న రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వ్యాపారస్తులు మరియు పత్తి మిల్లుల యాజమాన్యం వారు మరియు సిసిఐ సిబ్బంది అంతేకాక మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

6-11తేదీవరకు తెలుగు పరీక్ష మూల్యాంకనం ,ప్రశ్నాంశ రచన పై శిక్షణ

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జనవరి 6వతేదీ నుంచి 11వ తేదీవరకు తెలుగు పరీక్ష ముల్యాంకనం, ప్రశ్నాంశ రచనపై శిక్షణా కార్యక్రమం ఉంటుందని ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు , తెలుగు ఉపాధ్యాయులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణ ప్రియ తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, అనిత కుమారి, జి. నరసింహు పాల్గొన్నారు.

పేద క్రైస్తవులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలోని పేద క్రైస్తవులను ఆదుకునేందుకుగాను ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సోమవారం పట్టణంలో నిర్వహించిన సెమిక్రిస్మస్ వేడుకల్లో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగాక్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం విందు ఏర్పాటు చేసిందన్నారు. క్రైస్తవులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీఎస్పీ రాజశేఖర్రాజు, తహసీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.